## ఈ వారం శృంగార కథ

"ఏంటక్కా... ఇంత తొందరగా నిద్రలేపావ్... అసలే రాత్రి నిద్ర లేకుండా చేసాడు బావ..." అంటున్న చెల్లెలి మాటలకి ఆమె మనసులో ఆలోచనల పర్యవసానం...!?

# ప్రీతి

### కె. రఘునందన

మనసుకి ఎంత సర్ది చెబుదామనుకున్నా వీలు పడ్డంలేదు భార్గవికి. శరీరంతో పాటు అంతరాత్మ కూడా అగ్గగ్గలాడుతోంది. స్త్రీ సహజమైన అసూయ, అనుమానం అణువణువునా వ్యాపించసాగాయి.

దీనికంతటికీ కారణం శైలజ.

స్వయానా భార్గవి చెల్లెలు.

తనసలు పొరపాటు పని చేసింది!?

తాను బయటుండే రోజులని చెప్పి, బావగారికి సాయంగా వుంటుందని... ఆయన చేతులు కాల్చుకోకూడదని... మంచి మనసుతో కష్టసుఖాలు ఆలోచించి భార్గవిని పిలిచింది.

దాని ఫలితం తానిప్పుడు ప్రత్యక్షంగా చూడలేక, చూసి ఓర్చుకోలేక తెగ కలవర పడిపోతూంది.

ఎంత చెల్లెలైనా... స్వయానా తన భర్తని వళ్లో వేసుకోవటం సహించగలదా!?

భర్త శ్రీరామ్ సార్థక నామధేయుడే కావచ్చు! ఇదివర్లో పరాయి ఆడదాన్ని కన్నెత్తి చూడలేదన్నది నిర్వివాదాంశం కావచ్చు.

కాని శైలజ పోకిరి చేష్టలకి కరిగిపోకుండా వుంటాడా!? అంతటి నిగ్రహం ఒక్క ఆంజనేయులవారికే దక్కిందేమో! బహుశా....

లేకపోతే వచ్చి రావటంతోటే భర్త శ్రీరామ్ మీద పడిపోయి ఆ యికయికలూ... పకపకలూ... అంతే కాక "బావా! ఈ మేక్సీలో బాగున్నానా? మునుపటి కంటే లావెక్కానా లేదా?! బుగ్గలు ఉబ్బాయా లేదా?"... యివీ ప్రశ్నలు.

ఆయన మాత్రం ఊరుకోగలరా! 'ఆహా ఓహో' అంటూ ఉబ్బిపోయి... 'నువ్వు సినీనటి రాధలా వున్నావని... బుగ్గలు బూరెల్లా పొంగాయని'... యింకా అంగాంగ వర్ణనలు చేసి పారేసారు.

అప్పుడు దాని కళ్ళల్లో ఎంతటి సంతోషం కురిసిందని? పోనీ ఆ రోజేదో గడిచిపోయింది!

మర్నాడు కూడా శైలజ చిలిపితనం తను కళ్ళారా చూసింది.

"అక్కా! బావగారికి వీపు అందక తోమరట. మరి నువ్వు కూడా తోమవా ఏంటి? నల్లగా బొగ్గులా మాడిపోయింది. సున్ని పిండితో వీపు బాగా రుద్ది తెల్లగా తళ తళ్ళాడించేను తెలుసా...!" అని గర్వంగా చెప్పినప్పుడు...

"నేను వీపు తోమినందుకు కృతజ్ఞతగా కాబోలు బావగారు... జాకెట్ బాక్ హుక్స్ అందక నేను నానా తంటాలు పడుతుంటే వెనుక నుండి వచ్చి హెల్ప్ చేసారు!" అని గొప్పగా అన్నప్పుడు...

తన ఒళ్లు ఎంత మండిపోయిందో... కారం రాసుకున్నట్టు... 'చాల్లే నిర్వాకం' అని కసరాలనుకుంది. కానీ... 'నీకన్నీ అనుమానాలే' అని కొట్టి పారేస్తుందని వింటూనే భరించింది. నీళ్ళు పోసుకుని తనింట్లోకి వెళ్ళేదాకా యిటువంటి చాటుమాటు పనులు చూడ్డానికి వీలుపడదు మరి.

ఆ రోజు కూడా భార్గవి హృదయం ఒకటే దహించుకుపోతూంది.

సాయంత్రం ఫస్ట్ షోకని శ్రీరామ్, శైలజ కలిసి వెళ్ళారు.

మామూలు డ్రెస్‌తోకాదు, శైలజ మోకాళ్ళ పైకి వుండే గౌను వేసుకు వెళ్ళింది.

పదహారేళ్ళ వయస్సు... వరప్రసాదాలైన ఎత్తు గుండెలు కొట్టొచ్చినట్టుగా కనిపిస్తూ... చూపరుల పెదాలను చప్పరింప చేసి మత్తును కల్గిస్తాయి.

వాళ్ళు సినిమాకి వెళితే వద్దని అనలేక... "ఏమండీ! నేను ఇంట్లోకి వచ్చాక వెళ్దామండీ"


ఈవారం శృంగార కథ సమర్పకులు

YUVASAKTI CREATIONS

సుమంగళి



రవిరాజా పినిశెట్టి

బత్తిన సత్యనారాయణరావు

అంది.

"నా ఇష్టం కాదు. నీ చెల్లెలికి బోర్ కొడుతోందిట. చెల్దామని తినేస్తోంది." అని తన ప్రమేయం లేనట్లు ప్రవర్తించాడు శ్రీరావ్.

"అక్కా! నాకు సినిమాల పిచ్చని తెలుసు నీకు. అందులోను నా అభిమాన నటి రాధ నటించిన చిత్రం. చెళ్ళక తప్పదు. ఎల్లుండి మరొక సినిమాకి వెళ్దాంలే..." అని దబాయించి మరీ వెళ్ళిపోయింది.

ఆటోలో శ్రీరావ్, శైలజ ప్రక్క ప్రక్కనే... కళ్ళ నుండి వడివడిగా నీళ్ళు ఒలికేసాయి. ఆ దృశ్యం చూసాక భార్గవికి.

కళ్ళు కుట్టేనట్లు కనిపించే ఆ వయసు పొంగులను తన భర్త తాకకుండా వుంటాడా!?

ఆ సొలుగారే బుగ్గల్ని ముద్దిడకుండా మిన్నకుంటాడా?! భుజాల చుట్టూ చేతులు వేసి దగ్గరగా లాక్కుని సుతారంగా నిలిపి నమలు వేయకుండా చూస్తూ వూరుకుంటాడా??

ఫస్ట్ షో అయిన గంటక్కాని రాలేదు వాళ్ళు. ఎక్కడికి వెళ్ళారు...

రకరకాల అనుమానాలతో వేగిపోతున్న భార్గవికి ఆటో చప్పుడు వినిపించటంతో ఉలికిపాటు కల్గింది.

ఇద్దరూ తుళ్ళుతూ ఒకరి మీదొకరు చేతులు వేసుకుంటూ యింట్లోకి అడుగుపెట్టారు.

"అక్కా! కృష్ణంరాజు, రాధ రైల్లో కలుసుకుంటారు.. చూడా హాస్యం చూస్తే కడుపు చెక్కలైందనుకో అక్కా... నిన్నోటి అడుగుతాను చెప్పు... పొదుపు కథలే. నడుం పట్టుకోనిస్తుంది... ముద్దు పెట్టుకోనిస్తుంది... కొసన ఫైర్ అయిపోతుంది" చెపుతోంది శైలజ.

"......"

"ఇదిగో రాధ కూడా అచ్చం నీలాగే అసహ్యంగా మొహం పెట్టేస్తుంది. కాని అదేం బూతుపదం కాదులే! దానికి జవాబు... సిగరెట్" అని కిలకిల నవ్వింది.

దానికి శ్రీరావ్ వంత పాడాడు.

"భార్గవీ! నేనూ శైలజా... అలా దారో పూర్ణిమా రెస్టారెంట్లో మీల్స్ చేసొచ్చాం... నీకు వడ్డిస్తుంది... భోంచెయ్యి" అన్నాడు శ్రీరావ్.

భార్గవికి భగ్గుమంది.

వారిద్దరూ శుభ్రంగా తినొచ్చి... తనకి సాయంత్రం అయిదు గంటలకనగా వండి పడేసిన, సొదారిన మెతుకుల్ని తినమని పడేస్తారా!

శైలజ బట్టలు మార్చుకుందుకు వెళ్ళింది.

బట్టలు మార్చుకొని అక్కకి భోజనం విస్తట్లో పట్టుకుని తెచ్చి పెట్టింది.

భార్గవి అన్న కెలికి వదిలిందే కాని యిష్ట పూర్వకంగా తినలేదు. మంచినీళ్ళు చెంబులో పోసాక భార్గవి...

"బావగారూ! బోర్ కొడుతోంది. మీ దగ్గర ఏదైనా బుక్ వుంటే యిలా పడేయండి... యిప్పటి నుండి ఏం చదుకుంటాను." శ్రీరావ్ని అడిగింది శైలజ.

## కథా రచయిత(త్రు) లకు మనవి

కథలో నవ్యత్వం, కథనంలో కొత్తదనంతో రాత ప్రతిలో ఆరు పేజీలకు మించకుండా పంపితే ప్రచురణకు స్వీకరించ డానికి వీలుంటుంది.

కాలం దాటిన కొసమెరుపు కథలు. రాత ప్రతిలో రెండు పేజీలు మించరాదు.

ప్రచురించిన ప్రతి కథకూ తగిన పారితోషికం వుంటుంది.

రచనలతో పాటు ఫోటో, పరిచయం కూడా జత పర్చితే ఉత్తమ కథా రచయిత(త్రు)లని మా పాఠకులకి పరిచయం చేయడానికి వీలుంటుంది.

శృంగార కథలు పంపే రచయిత(త్రు)లు తమ కథల్లో కేవలం శృంగారానికి మాత్రమే ప్రాధాన్యత ఇచ్చి, కథని, కథనాన్ని గాలికి వదిలేస్తున్నారు. ఎప్పుడైతే కథ, కథనం కొరవడుతుందో శృంగారం అనుకొన్న ఎఫెక్ట్ ఇవ్వదు. రచయి(త్రు)లు ఈ వాస్తవాన్ని గమనించి, శృంగారంతో పాటుగా, మంచి కథని, కథనాన్ని అందిస్తారని ఆశిస్తూ...

...ఎడిటర్

శ్రీరావ్ లోనికి వెళ్ళి ఏదో పెద్ద బైండు పుస్తకం తెచ్చి యిచ్చాడు. దాన్ని చేతిలోకి తీసుకోవటం తోటే; గబగబా పేజీలు త్రిప్పింది.

"సూపర్బ్! నా అభిమాన పత్రికలో పడిన శృంగార కథలు కలిపి కుట్టిన పుస్తకమూ యిది? నాకసలే శృంగార కథలంటే ప్రాణం... అయితే ఈ రాత్రి హాయిగా గడిచి పోతుందిలెండి బావగారూ... మీ ధర్మమాని." అందామె గుండెలకు పుస్తకం హత్తుకుంటూ...

అంటూనే పడక గదిలోకి వెళ్ళిపోయింది.

ఆమె వెనకే వెళ్ళబోయిన భర్త శ్రీరావ్ని వెనక్కి పిలిచి... "ఏమండీ మీకేమైనా మతుందా! మనమంటే పెళ్ళయిన వాళ్ళం... శృంగార కథలు చదివినా అర్థం వుంది. దాన్నెందుకండీ పాడుచేస్తారు!" అంది భార్గవి కటువుగా.

"ఎందుకేమిటి? ఈ వయసులోనే వాళ్ళకి సెక్స్ పట్ల పరిజ్ఞానం కొంతైనా కలగాలంటే యిటువంటి కథలు కొన్నైనా చదివి తీరాలి. అలా అని శృతిమించిన శృంగార సాహిత్యం ఎలాగూ పనికి రాదు. కాబట్టి కొంత సరసం మేళవించిన కథలు ఫరవాలేదు." అని లోపలికి చరచరా వెళ్ళిపోయాడు శ్రీరావ్.

అంతే! భరించలేని వెగటు కలిగింది భార్గవికి.

ఏదో వేరు తిన్నట్టుగా మారింది ముఖం.

బయట నుండి శైలజ కనిపిస్తోంది గదిలో.

బెడ్మీద బోర్లా పడుకుని... కాళ్ళు పైకెత్తి తపతపలాడిస్తూ... లంగా మోకాళ్ళదాకా లుంగ చుట్టుకుపోయి వుంది. పైట జారిపోయి... వక్షస్థలం ప్రత్యేకంగా ప్రదర్శింపబడుతోంది. శ్రీరావ్ ఆమె ప్రక్కనే కూర్చొని పుస్తకంలో ఏదో పేజీ త్రిప్పి చూపిస్తూ నవ్విస్తున్నాడు. పన్నెండు దాటుతున్నా శ్రీరావ్ శైలజ దగ్గర్నుంచి రాలేదు. ఇద్దరూ కలిసి ఏమైపోతున్నారోనన్న భయం పిశాచంలా పీడించసాగింది. ఆలోచనల మధ్యనే నిద్రలోకి జారిపోయింది. తెల్లవారు ఝామున మెలకువ రావడంతో శ్రీరావ్ శైలజ గుర్తుకొచ్చారు. గబగబా శైలజ గది దగ్గరకి నడిచి తలుపులు తట్టింది. బద్ధకంగా ఒళ్ళు విరుచుకుంటూ కళ్ళు తెరిచింది శైలజ. అక్క పిలుపుకి "ఏమిటక్కా! ఇంత వేగిరం లేపేసావు. అసలే రాత్రి నిద్ర లేకుండా చేసారు బావగారు." తలుపులు తీసుకుని బయటకు వస్తూ అంది.

అంటే రాత్రి... శ్రీరావ్... శైలజని? మరింక వూహించడానికే జుగుప్స కల్గింది.

అయినా ఆ భావాలను బహిర్గత పరచకుండా మామూలుగానే చెల్లెలు చేత తలంటించుకుంది భార్గవి.

ఒకవేపు మనస్సు కుతకుతమంటూనే వుంది.

మధ్యాహ్నం భోజనాలైనాయి.


చెల్లెలికి, భర్తకి వడ్డించాక తాను తిని గదిలోకి వచ్చిందో, లేదో అక్కడి దృశ్యం చూసి స్తంభించిపోయింది భార్గవి. శైలజ శ్రీరావ్ ప్రక్కనే కూర్చొని తమలపాకులు చిలకలు చుట్టి తినిపిస్తోంది. ఆమె గుండెలు శ్రీరావ్ బలిష్టమైన భుజాలను స్పృశిస్తున్నాయి.

భార్గవి హృదయం అట్టుడికిపోయింది.

తన భర్తకి పెళ్ళాంలా సేవలు చేయటమా...!?

కసిగా చూసింది చెల్లెలు వైపు భార్గవి.

"చూడక్కా... బావకి చిలకలు చుట్టి





తినిపిస్తుంటే... ఎలా నా వేలు కొరికేసారో! అంతా మోటు... నువ్వెలా భరిస్తున్నావో ఏమో!" అంది చాలా తమాషాగా కళ్లు తిప్పి.

"అవును నీ అధిక ప్రసంగం. నువ్వొచ్చిం దగ్గర్నుంచి చూస్తున్నాను. అయినా మన యింటా వంటా లేని అలవాట్లు నీకెక్కడ అబ్బాయే! ఎంత బావగారైతే మాత్రం నా భర్తతో ఏమిటి నీ సరసాలు..." గుండెలో గుబగుబ లాడుతుండగా బయట పడింది భార్గవి. శైలజ, శ్రీరావ్ ఆమె కన్న ఆశ్చర్యంగా చూసి, పకపకా నవ్వేసారు.

"ఏమండీ! మీకేమైనా పిచ్చి పట్టిందా? ఏమిటండీ! లేకపోతే ఎంత సరదలైతే మాత్రం అంత మితిమీరిన సరస సల్లాపాలా! నిన్నరాత్రి నా ఎదురుగుండానే మీరిద్దరూ... ఏం జరిగిందో నేనూహించ లేని పసిదాన్ని అనుకున్నారా! ఇంతకాలం శ్రీరామచంద్రుడే అనుకున్నాను. కాని, యిలా బరి తెగించి ప్రవర్తించి, నన్ను బాధ పెడ్తారనుకోలేదు. నాకు విడాకులిచ్చి నా చెల్లెల్తోనే కులకండి. వెళ్ళండి... మీతో నేను మాట్లాడను." పెద్దగా అరుస్తూ... ఏడుస్తూ... విలవిలలాడుతూ... లోపలికి వెళ్ళిపోయింది భార్గవి.

శ్రీరావ్, శైలజ ఆమె వెనకే గబగబా వెళ్ళారు.

"అక్కా! నువ్వింత సెన్సిటివ్ అనుకోలేదు... మమ్మల్ని క్షమిస్తే అసలు విషయం వివరిస్తాను" అని అక్కని ఓదార్చే ప్రయత్నంలో పడింది శైలజ.

"అవును యిదంతా నాటకం భార్గవీ! నేను, నీ చెల్లి కలిసే ఆడాం. ఏమిటా ఏడుపు చంటిపిల్లలా... శైలజ అంతా చెబుతుంది... విను. నే నెటువంటి వాడినో తెలుస్తుంది..." అన్నాడు భార్య కళ్ళల్లో నీటిని కొనగోటితో తుడిచివేస్తూ.

"అక్కా! నువ్వు నన్ను రమ్మని వ్రాసిన వుత్తరంతో పాటే బావగారి వుత్తరం కూడా అందింది. ఇన్నాళ్ళ తమ భార్యాభర్తల సంసార జీవితంలో కలహాలక్కాని, అలకలక్కాని... ఈర్ష్యా ద్వేషాలక్కాని చోటు లేకుండా గడిచి పోతూందని, సరదాగా నీ అక్కలో అలకని, అమాయని, కోపాన్ని చూడాలనుందని... ఆ థ్రిల్ అనుభవించాలనుందని తన కోరికగా వ్రాస్తూ, నేనెలా ప్రవర్తించాల్సిందీ ఆ ఉత్తరంలో వ్రాసారు. అందుకే నువ్వు వుడుక్కోవాలనే, మేమిద్దరం కలిసి సరదాగా నటించాం. నీలో ఇంత కాలానికి తనక్కావలసిన భావాలు చూసుకున్నారు బావగారు. నాపట్ల ఏనాడూ కూడా అసభ్యంగా ప్రవర్తించలేదు బావగారు. నన్ను నమ్ము. శ్రీరావ్ బావ ఎప్పటికీ సార్థక నామధేయుడే. ఏకపత్నీవ్రతుడే!" అంటూ భార్గవి చేతిలో చేయి వేసింది శైలజ. "అవును భార్గవీ! నీ శ్రీరావ్ ఎప్పటికీ నీవాడే... నువ్వే నా శృంగార దేవతవి" అని భార్యని బాహువుల్లోకి తీసుకున్నాడు శ్రీరావ్.

మనసు తేలిక పడుతుంటే భర్తను అలా అల్లుకుపోయింది భార్గవి.